



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 09 ఆగస్టు 2025 పేజీలు 06


# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు



- ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలి
- అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి
- ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2 లో



## విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను సందర్శించి వంటశాల, ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, వసతి గృహంలో సదుపాయాలు,విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించాలని,విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు.విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాల,వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించాలని తెలిపారు. త్రాగునీరు, మురుగునీటివ్యవస్థ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

మిగితా...2 లో

## డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదు

**- అతివేగం ప్రమాదకరం**

**- రోడ్ సేఫ్టీ పై డ్రైవర్లకు అవగాహన**

**లక్షెట్టిపేట, ఆగస్టు 08, సూర్య మేజర్ న్యూస్ :**




పట్టణంలోని కే ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం రోడ్డు సేఫ్టీపై ఆటో, టాటా ఏసీ, స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంచిర్యాల ఎసిపి ప్రకాష్ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ( మిగితా...2 లో )

## అమృత్ 2.0 ద్వారా త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఆగస్టు 08, సూర్య మేజర్ న్యూస్ :**

అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్



దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్య లేకుండా అమృత్ 2.0 పథకం ద్వారా త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పథకం లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

**నిర్మల్ ప్రతినిధి,ఆగస్టు08,సూర్య మేజర్ న్యూస్ :**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను



ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 11 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుండి 18 వ తేదీ వరకు నులిపురుగుల నిర్మూలన కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మిగితా..2 లో

## మరో నలుగురు సైబర్ నేరస్థుల అరెస్ట్




**జన్నారం, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంగా గుట్టు చప్పుడు కాకుండా ఇంట్లో మకాం వేసి అమాయక ప్రజలను మోసం చేసిన మరో నలుగురు సైబర్ నేరస్తులను శుక్రవారం అరెస్టు చేసి లక్షెట్టిపేట కోర్టులో హాజరు పరిచినట్లు మంచిర్యాల ఏసిపి ప్రకాష్ తెలిపారు. (మిగితా..2 లో )

## అక్రమంగా పట్టా చేయించుకున్న వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 08, సూర్య మేజర్ న్యూస్:**

ఆరు దశాబ్దాల క్రితం సర్వే నెంబర్ 162లో ఇల్లు నిర్మించుకొని తామంతా నివాసం ఉంటున్న ఇళ్లను అక్రమంగా పట్టా చేయించుకున్న కామెర నారాయణ అనే వ్యక్తి పై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదితులు ఏగోలపు లక్ష్మీ, కాలాలి యశోద, దుర్గం అంకులు, గోమాస రామస్వామిలు తమ గోడు




చెప్పుకున్నారు. గురజాల శివారులోని సర్వే162 లో 13 గంటల పట్టే దారు చాపిడి పోషం, గ్రామ కొత్వాల్

మిగితా..2 లో

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**- వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలి**
**- అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి- ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి**
**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డితో కలిసి సందర్శించి మందుల నిల్వలు, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని,అవసరం అయిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. బొప్పారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని తెలిపారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్యం, త్రాగునీరు అంశాలను పరిశీలించి అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయాలని, వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా త్రాగు నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామంలో ఇంటింటిని సందర్శించి జ్వర పీడితులను గుర్తించి తగు వైద్య సేవలు అందించాలని తెలిపారు. సర్వాయిపేట గ్రామంలో పర్యటించి పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి వంటశాల, తరగతి గదులు, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, మూత్రశాలలు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలు వినియోగించాలని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టు బోధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహారం నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ దృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదు

**- అతివేగం ప్రమాదకరం**
**- రోడ్ సేఫ్టీ పై డ్రైవర్లకు అవగాహన**

**మొదటి పేజీ తరువాయి...**
ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎసిపి డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. వాహనాల పత్రాలు అనగా ఆర్సీ, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ అన్ని వాహనాల వెంట ఉంచుకోవాలన్నారు.ముఖ్యంగా స్కూల్ బస్ డ్రైవర్లు జాగ్రత్తగా అంకిత భావంతో వృత్తి చేపట్టాలని సూచించారు.మిమ్మల్ని



నమ్మే పిల్లలను వాళ్ళ తల్లితండ్రులు మీతో స్కూల్స్‌కి పంపడం జరుగుతుందని, వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తల్లితండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి బస్సుకు డ్రైవర్ మరియు క్లినర్ తప్పకుండా ఉండాలి. వాళ్ళ వివరాలు బస్సులో అంటించుకోవాలని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో పిల్లలను బస్ దింపిన తర్వాత క్లినర్ వాళ్ళను దగ్గరుండి రోడ్డు దాటించాలన్నారు. వాళ్ళు వెళ్తారులే అని ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకూడదన్నారు.ఇప్పటి నుండి అన్ని వాహనాలు ఆకస్మిక తనికీలు చేయడం జరుగుతుందనీ గుర్తుంచుకొని డ్యూటీలు చేయాలన్నారు. ఈ ఆవగాహన కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్, ఎస్సై-2 రామయ్య, దండేపల్లి ఎస్సై తహసీయోద్దీన్ తో పాటు పోలీస్ సిబ్బంది మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## వరలక్ష్మి వ్రతం పూజలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,ఆగస్టు08,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా కేంద్రంలోని గోపాల కృష్ణ మఠంలో శుక్రవారం నిర్వహించిన వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని



ప్రత్యేక మైన పూజలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ అందరు సనాతన ధర్మాన్ని పాటిస్తూ మన పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షిచారు.

## మరో నలుగురు సైబర్ నేరస్థుల అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి..**
అరెస్ట్ అయిన వారిలో విజయనగరం జిల్లా కోమరాడ మండలం సీతమ్మపురం గ్రామానికి చెందిన బోను జయవర్ధన్, ఇదే జిల్లాకు చెందిన బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన మోతే సింహాద్రి, పార్వతీపురం జిల్లాకు చెందిన పూతనూరి జగదీష్, పార్వతీపురం మన్నెం జిల్లా సీతానగరం మండలం ఇప్పలవలస గ్రామానికి చెందిన లక్కోజి తేజ లను శుక్రవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇదే కేసులో జూలై 30న కాంద్రపు కామేష్, బావు బాపయ్య, బావు మధుకర్, గట్ల రాజేష్ లను అరెస్టు చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇదే కేసులో పాలవలసల సాయికృష్ణ, పిసినిక సంతోష్ లు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. త్వరలో వారిని పట్టుకోవడం జరుగుతుందని, అమాయక ప్రజలను మోసం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తి లేదని ఏసిపి ప్రకాష్ స్పష్టం చేశారు. మొదటి రోజే ఈ నేరస్తుల నుంచి పెద్ద మొత్తంలో పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు గొల్లపల్లి అనూష, తహిసోద్దీన్, సురేష్ లు ఉన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**మొదటి పేజీ తరువాయి....**
మండలంలోని రాసి మెట్ట గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం



600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, రిజిస్టర్లు, కేంద్రం పరిసరాలు పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టిక ఆహారం, అవసరమైన మందులు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పట్టా చేయించుకున్న

**వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**మొదటి పేజీ తరువాయి...**
దుర్గం నానయ్యల వద్ద ఆరు దశాబ్దాల క్రితం ఏగోలపు లక్ష్మి 2.5 గుంటలు, దుర్గం అంకులు ఒక గుంట, కాలాలి యశోద 2 గుంటలు, గోమాస రామస్వామి 2.07 గుంటలు, ఎగోలపు లక్ష్మీ 2.5 గుంటలు, కామెర నారాయణ అనే వ్యక్తి 01.85 గుంటల భూమి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ భూమి కొను గోలు చేసిన తర్వాత పూర్వ కాలమే ఇండ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నట్లు వారు తెలిపారు. కామెర నారాయణ అనే వ్యక్తి తమ ఇళ్లను, ఇంటి స్థలాలను 2005 లో అక్రమంగా తన పేరున మొత్తం తనకు ఉన్న భూమితో పాటు అదనంగా 10 గుంటల భూమిని తన పేరున పట్టా చేయించుకొన్నాడని వారు పేర్కొన్నారు. తమకు ప్రభుత్వం ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. తాము ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుండగా అడ్డుకొని ఇదంతా తమ భూమి అని మిమ్మల్ని చంపేస్తామంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్ వెంటనే స్పందించి ఆ నారాయణ పేరున చేసిన పట్టాను రద్దుచేసి తమ భూములు తమకు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కలాలి రామయ్య, గోమాస రాజలింగు, గోమాస తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని**

## విజయవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

**మొదటి పేజీ తరువాయి...**
అంగన్వాడీలు మొదలుకొని, ప్రభుత్వ పాఠశాలను కళాశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



జిల్లాలో 1,91,998 మందికి ఈ మాత్రలను అందించబోతున్న అంటూ తెలిపారు. ఏదైనా కారణాల వల్ల 11వ తేదీన ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ అప్ డే సందర్భంగా మాత్రలు అందించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి నైయానా రెడ్డి, వైద్యశాఖ అధికారులు సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల సర్వీస్ కు అడ్డంగా ఉన్న
# చెట్ల పొదలను తొలగింపు
## -మహేందర్ జాదవ్

**నేరడిగొండ ఆగస్టు 8 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుంటాల సర్వీసు రోడ్డు నుంచి రెండు పక్కల బస్సులు వెళ్లేవి. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి రహదారి కనిపించకపోవడం బస్సు అద్దాలు పగలడం తో ఆర్టీసీ యాజమాన్యం బస్సులను రద్దు చేసింది.. ఇది గమనించిన లైవ్ జిల్లా అధ్యక్షులు మహేందర్ జా దవ్ తన సొంత ఖర్చులతో చెట్లను పొదలను తొలగించారు. దీనికి ఫారెస్ట్ అధికారికి ఫోన్లో సంప్రదించగా వారు



తొలగింపులో అనుమతి ఇచ్చారు. కుంటాలకు వెళ్లే రహదారిలో పాఠశాలలు ఉండటం వలన ఉపాధ్యాయులకు రాకపోకలకు ఇబ్బంది కలుగ కుండ వెంటనే కేంద్రం నుంచి



బస్సులు నడపాలని నిర్మల అదిలాబాద్ డిఎం గారిని ఫోన్లో సంప్రదించారు. వెంటనే వారు సర్వీస్ నుండి బస్సులు వెళ్తాయని చెప్పారు. వీరి వెంట సోలంకి కరణ్ సింగ్, తదితరులు ఉన్నారు

## కృష్ణ కాలనీ యువ నాయకుడి వివాహ దినోత్సవం
### - పలువురు నాయకుల శుభాకాంక్షలు

**శ్రీరాంపూర్, ఆగస్టు 08, సూర్య మేజర్ న్యూస్:**

కృష్ణ కాలనీ యువ నాయకుడు రాగిడి రాజు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారికి



కృష్ణకాలనీలో ఉన్న ఆటో యూనియన్ డ్రైవర్స్, ఓనర్స్, కృష్ణకాలనీలో ఉన్న ప్రజానీకం వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. యువ నాయకుడుగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషిచేస్తూ, ఆటో డ్రైవర్ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నటువంటి రాగిడి రాజు దంపతులు ముందు కూడా ప్రజా సమస్యల పరిష్కారం పనిచేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా కృష్ణ కాలనీ ఆటో డ్రైవర్స్ ఎనగందుల వెంకటేష్, బొబ్బల కుమార్, భోగే సమ్మయ్య, కాల్వ రాజయ్య, రాజ్ కుమార్, వినోద్, రహీం, కృష్ణ కాలనీ యూత్ సభ్యులు తడిగొప్పుల మధు, జంగంపల్లి పున్నం, వినోద్, మారెపల్లి శీను తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీలో చేరిన కాంగ్రెస్ నేత

**నిర్మల్ ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ మండలం న్యూ పోచంపాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు కొండా శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. నరేంద్ర మోదీ



11 సంవత్సరాల సుపరిపాలనకు ఆకర్షితులై అనేక మంది బీజేపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సీనియర్ నాయకులు రాంనాథ్, జమాల్, సరికెల గంగన్న, మండలాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## భగీరథ పైప్ లైన్ లిక్, వృధాగా పోతున్న నీరు

**నస్పూర్, ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణంలోని ఎస్ ఎల్ ఆర్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకై, త్రాగునీరు వృధాగా పోతున్నాయి. రెండు రోజులుగా పైపు లేకై నీరు, రోడ్డు మీదికి రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత యజమాన్యం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, స్థానికులు అంటున్నారు.



# ముఖ గుర్తింపుతో వయోవృద్ధులకు పరేషాన్

**సారంగాపూర్, ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పంపిణీ లో పారదర్శకతను పెంపొందించేందుకు నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపుతో పెన్షన్ విధానంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు నెలకు 2016



రూపాయలను అందిస్తుండగా గత నెల వరకు వేలిముద్రల ద్వారా పంపిణీ చేసేవారు.ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, వేలిముద్రల ద్వారా పంపిణీలో ఎదురైన సమస్యలను దూరం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ముఖ గుర్తింపు ద్వారా పెన్షన్ పంపిణీని ప్రారంభించారు. ముందస్తు అవగాహన కల్పించకుండా, రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ముఖ గుర్తింపుతో పెన్షన్ అందించే ప్రక్రియను ప్రారంభించడంతో పెన్షన్ తీసుకునే చాలామంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆధార్ అప్డేట్ లేని కారణంగా ముఖ గుర్తింపు ప్రక్రియలో వృద్ధాప్య పెన్షన్ తో పాటు ఇతర పెన్షన్లను అందుకునే లబ్ధిదారులకు పెన్షన్ తీసుకోవడం కష్టంగా మారింది. ముఖ గుర్తింపు ద్వారా పెన్షన్ అందుకునేందుకు లబ్ధిదారులు ఫోటో తీస్తున్న సమయంలో కండ్లను మూసి తెరవాలి అప్పుడు సదరు యాప్ లో ఆధార్ అనుసందనంతో పెన్షన్ ను అందిస్తారు.అయితే కొంతమంది వృద్ధులు కంటి ఆపరేషన్ చేసుకున్న



వారికి ముఖ గుర్తింపు ద్వారా పెన్షన్ అందుకోవడం తీవ్ర ఇబ్బందిగా మారింది.ఇలాంటి వారికి ప్రస్తుతానికి పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ను అందజేస్తున్నారు. పెన్షన్ లబ్దిదారులు ఆధార్ అప్డేట్ కొరకు ఆధార్ నమోదు కేంద్రాలకు నిత్యం పదుల సంఖ్యలో జనాలు వస్తుండడంతో ఆధార్ సెంటర్ల వద్ద రద్దీ నెలకొంది. దీంతో ఆధార్ సెంటర్లో వద్ద గంటల తరబడి పడిగాపులు కాయవలసి వస్తుంది. ఆధార్ అప్డేట్ లేని కారణంగా పెన్షన్ అందుకోలేకపోతున్న వారిని గుర్తించి గ్రామాలలో ప్రత్యేక ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేసి ఆధార్ కార్డులను అప్డేట్ చేయించాలని, వృద్ధులు కోరుతున్నారు.

## బెంగాలీ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలి
## -రతన్ గైన్

**కాగజ్నగర్, ఆగస్టు 8, కాగజ్నగర్ సూర్య మేజర్ న్యూస్ :**

బెంగాలీ పాఠశాలలో ఉపాధ్యాయుల భర్తీతో పాటు పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం అందజేయాలని పి.ఆర్.టి.యూ కాగజ్ నగర్ అర్బన్ అధ్యక్షుడు రతన్ గైన్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ఎకైక పాఠశాల అయిన బెంగాలీ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించినట్టు తెలిపారు.గత పది సంవత్సరాలుగా తమ ప్రాంతంలో ఉన్న బెంగాలీ పాఠశాల మంజూరుకు ప్రయత్నించగా 2023లో పాఠశాల మంజూరు చేసారని కానీ కేవలం గణితం మరియు ఈ.వి.ఎస్ మధ్యమాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయి సబ్జెక్టులకు చెందిన పాఠ్యపుస్తకాలు మంజూరు చేసినట్లయితే బెంగాలీ ప్రాంత విద్యార్థులు తమ మాతృభాష పాఠశాలలో చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ మేరకు వినతిపత్రం స్వీకరించిన అనంతరం ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకు వెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్ హామీ ఇచ్చినట్టు తెలిపారు.

## ఖానాపూర్ లో రాఖీ సందడి
## జనం తో రద్దీ గా మారిన బస్టాండ్

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 8 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో రాఖీ సందడి నెలకొంది. శనివారం



రోజు రాఖీ పౌర్ణమి కావడంతో మహిళలు రాఖీల కోసం ఇంటి నుండి బయటకు వచ్చినారు. మహిళలు అధిక సంఖ్యలో తరలిరావడంతో రాఖీలు అమ్మే పాత



బస్టాండ్, కొత్త బస్టాండ్ ప్రాంతాలు రద్దీగా మారినవి. రాఖీల సందడితో పట్టణము కళకళలాడింది. రాఖీలు కట్టడానికి అన్నదమ్ముల ఇంటికి వెళు తున్న మహిళలతో ఖానాపూర్ బస్టాండ్ ప్రాంగణం నిండిపోయింది.

## మహిళా చైతన్యమే సమాజ చైతన్యం

**భైంసా టౌన్,ఆగస్ట్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ గుజిరి గల్లి పాఠశాలలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు.ముఖ్య వక్తగా విచ్చేసిన




తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ మహిళలు సౌభాగ్యము, కుటుంబ శ్రేయస్సు కోసం ఆచరించే వ్రతమే వరలక్ష్మి వ్రతమని, ఈ వ్రత ఆచరణ ద్వారా ఆధ్యాత్మికత, శాస్త్రీయత, సామాజిక సంబంధాలు పెంపొందించబడతాయని, మహిళల చైతన్యంతోనే సమాజం చైతన్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు బనెల్లి సుదర్శన్, కార్యదర్శి పెండెపు కాశీనాథ్, శంకర్, ప్రధానాచార్యులు శ్రీరాముల గంగాధర్, ఆచార్యులు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే- రోడ్డుపై నిలిచిన బురద నీరు
### - రాకపోకలకు ఇబ్బంది, కాలనీవాసుల ఆవేదన

**సోన్, ఆగస్టు 7 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో నీ అంబేద్కర్ కాలనీలో రోడ్డుపై బురద నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు



అంటున్నారు. రోడ్డుపై బురద కుంట గా మారడంతో చినుకు పడితే చిత్తడి లాగా మారుతుంది. రోడ్డుపై మధ్యలో బురద నీరు, మరోపక్క పెంటలు ఉండడంతో నడిచే వారికి, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. వాహనాలు బురదలో జారీ పడే అవకాశం లేకపోలేదు. అలాగే రోడ్డుపై బురద నీరు చేరడంతో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా జ్వరం వంటి రోగాలు సంభవించే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. నిత్యం ఆ రోడ్డు వెంబడి గ్రామస్తులు వ్యవసాయ పనులకు వెళ్లే మార్గం కూడా అదే కావడంతో ఇబ్బంది పడాల్సిన అవసరం వస్తుంది. సంబంధిత అధికారులు గాని, గ్రామ వీడిసి సభ్యులు గానీ గమనించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు, గ్రామస్తులు అంటున్నారు.

## మార్కండేయ ఆలయానికి 10 లక్షలు మంజూరు చేయిస్తా
## -బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ ఆగస్టు 8 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పద్మశాలి సంఘం సభ్యులు మార్కండేయ ఆలయ స్వామి ఆలయం నిర్మాణ దశలో ఉందని ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ ను కోరారు. దీనికి ఆడ గజేందర్ 10 లక్షల నిధులమంజూరు చేస్తానని హామీ ఇచ్చారు . పద్మశాలి సంఘం సభ్యులు ఆర్య గజేందర్ కు కృతజ్ఞతలు చేశారు. ఈ కార్యక్రమంలో పెంట భోజన ఆడేపు రమేష్, కొక్కుల సత్యనారాయణ మల్లేష్ కొక్కుల గంగాధర్ నరేష్ నరసయ్య కాంగ్రెస్ నాయకులు ఎల్లేటి రాజశేఖర్ రెడ్డి ఎండి సద్దాం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తదితరులు ఉన్నారు.



# గిరిజన విద్యార్ధులకు ల్యాప్ ట్యాప్ పంపిణీ

## - సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా




**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఉట్నూర్ మండలంలోని గిరిజన విద్యార్థి కి ల్యాప్ టాప్ పంపిణీ చేయడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. సోమవారం ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో ఉన్నత విద్య కోర్సులలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థికి ప్రోత్సాహకంగా ల్యాప్ టాప్ అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో తమ ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలవాలని సూచించారు,జైనూర్ మండలం శివనూర్ గ్రామానికి చెందిన రాథోడ్ పవన్ జె ఈ ఈ మెయిన్స్ చదవుల కొరకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్‌లను అందించడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలి

**బేల, ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు వాహన పత్రాలను వెంట పెట్టుకోవాలని ఎస్సై మహేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పట్టుకుని వారికి జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ వాహనదారులు వాహన పత్రాలతో పాటు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే మైనర్ లకు వాహనాలను ఇవ్వద్దని సూచించారు.సిబ్బంది రాములు,సృజన్,దత్తాత్రి తదితరులు ఉన్నారు.

### విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవాలి
### - బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్

**బెల్లంపల్లి, ఆగస్టు 08, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ అమ్మ గార్డెన్ లో ఏర్పాటు చేసిన వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్-రాజశ్రీ దంపతులు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు అందరూ మంచిగా చదువులో రాణించాలని అందరూ ఎదిగి ఉన్నతమైన స్థానాల్లో ఉండేవిదంగా ఆ అమ్మవారి అనుగ్రహం విద్యార్థులపై ఉండాలని అలాగే బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విదంగా అమ్మవారు అందరిని చల్లగా చూడాలని ప్రార్ధనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బస్తి దంపతులు సుశీల లింగయ్య,నిర్వహకులు,అఖిలశ్రీ,ఉప్పులేటి వంశీ క్రిష్ణ, మనోజ్,సుధీర్ పాల్గొన్నారు.

### మాజీ ఎంపీ,మాజీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ను సన్మానించిన ఇంద్రవెల్లి రాజ్ గోండ్ సేవ సమితి సభ్యులు

**సిరికొండ, (ఇంద్రవెల్లి) ఆగస్టు 8 సూర్య మేజర్ న్యూస్ :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మాజీ ఎంపీ, రాజ్



గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ను శుక్రవారం ఇంద్రవెల్లి రాజ్ గోండ్ సేవ సమితి సభ్యులు సన్మానించారు. రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సరిగా ఇంద్రవెల్లి అమరుల స్థూపం వద్ద వెళ్లగా ఇంద్రవెల్లి రాజ్ గోండ్ సేవ సమితి సభ్యులు శాలువాతో సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో షెడ్మకి ఆనంద్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్ గోండు సేవ సమితి,ఇంద్రవెల్లి రాజ్ గోండ్ సేవ సమితి మండల అధ్యక్షులు కనక తులసీరాం ఉపాధ్యక్షులు కోవ వేణుగోపాల్ , మాజీ సర్పంచ్ మెస్రం నాగ్ నాథ్, మాజీ సర్పంచ్ మాడవి భీం రావు, మెస్రం జైరాం, మెస్రం మారుతీ పటేల్, కనక జుగది రావు, మాడవి శ్యామ్ రావు, రామ్ దాస్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

### బోథ్ ఎమ్మెల్యే కి రాఖీ కట్టిన సునీత రెడ్డి

**తలమడుగు ఆగస్టు 8 సూర్య మేజర్ న్యూస్:** అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రతి ఎడాది జరుపుకుంటాం.ముందుగానే రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా తలమడుగు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు కాటిపెల్లి సునీత రెడ్డి శుక్రవారం ముందస్తుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కి రాఖీని కట్టి ఆమె అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు తినిపించుకొని, నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే అన్నకి ఓ రక్షణల ఈ రాఖీ నిలుస్తుందని నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా కాపాడుతున్నారని ఉద్దేశంతో రాఖీ కట్టడం జరిగిందని కాటిపెల్లి సునీత రెడ్డి అన్నారు.



### ట్యాంకు బండు పై పండుగ సాయన్న విగ్రహాన్ని ప్రతిసృష్టించాలి ముదిరాజ్ సంఘం నేతల డిమాండ్..

**ఆదిలాబాద్ టౌన్,ఆగస్టు 08,సూర్య మేజర్ న్యూస్ :**

చరిత్రకారుల మరిచిన బహుజన పోరాటయోధుడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నడిపి పేద ప్రజలకు అండగా నిలిచిన ముదిరాజు ముద్దుబిడ్డ తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని పలువురు ముదిరాజ్ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆయన విగ్రహ ఏర్పాటు స్థలంలో నిర్వహించిన పండుగ సాయన్న 135 జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించి రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దారవేణి రాము దార్శరవి కోశాధికారి బొజ్జ సంతోష్ , అఖిలభారత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్ తదితరులు డిమాండ్ చేశారు. బహుజన వర్గాల కోసం పండుగ సాయన్న జరిపిన పోరాటపటిమను చరిత్ర పుటల్లో కనుమరుగు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బొమ్మెన లక్ష్మన్న ముదిరాజ్ దుగ్గిన పోచన్న ముదిరాజ్ ,బుట్టి శివకుమార్ ముదిరాజ్ ,పులి నగేష్ ముదిరాజ్ ,పులి రాజేష్ ముదిరాజ్ ,దాసరి రాము ముదిరాజ్ ,కొండ వెంకటి ముదిరాజ్ ,బొమ్మన పోచన్న ముదిరాజ్ ,ఇండ్ల భూమన్న ముదిరాజ్ ,ఓరుగంటి శ్రీనివాస్ ముదిరాజ్ ,దార్నా శ్రీనివాస్ ముదిరాజ్ ,ఇండ్ల గణేష్ ముదిరాజ్ , శ్రీకాంత్ ముదిరాజ్, ఈగలపోచ్చన్న ముదిరాజ్ ,మందుల దాసు ముదిరాజ్, బొమ్మెన భూమన్న ముదిరాజ్ ,కురాకుల పెంటన్న ముదిరాజ్, నాయుడు నారాయణ ముదిరాజ్ ,మామిళ్ళ రాములు ముదిరాజ్ ,సలేంద్ర రాజు ముదిరాజ్, నాయిని సురేష్ ముదిరాజ్, పట్టణ కుల బోయిలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### తలమడుగు ఆలయంలో వరలక్ష్మీ పూజలు

**తలమడుగు ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్:**

వ్రతాలకు, నోములకు అనువైన మాసం శ్రావణమాసం అని ఆలయ అర్చకులు కళ్యాణయ్య అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శ్రావణమాసంలోని రెండో శుక్రవారం రోజు సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని స్థానిక మహిళా భక్తులు తెల్లవారుజామున లేచి తలస్నానం చేసి కొత్త వస్త్రాలు ధరించి ఎంతో భక్తి శ్రద్ధలతో రోజంతా ఉపవాసంతో అమ్మవారికి నైవేద్యం చేసి కొబ్బరికాయ, పూలు, కుంకుమ, పసుపు రకరకాల వస్తువులతో ఈ వ్రతాన్ని ఆలయ అర్చకులు జరిపించారు. మహిళలు శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేయడం వల్ల వారి భర్త పిల్లలు కుటుంబమంతా లక్ష్మి దేవి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో బాగుంటామని నమ్ముతారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి రాంరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ లో చేరిన దేవాపూర్ గ్రామస్తులు.

**తలమడుగు ఆగస్టు 8 సూర్య మేజర్ న్యూస్:**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కష్టం రాకుండా చూసుకుంటానని బోథ్ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ 25 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.బోథ్ ఇంచార్జ ఆడే గజేందర్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం ఫలితాలు. ఇన్చార్జి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.అనంతరం మండలంలోని ఖోడద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తలార్ల గంగన్న పెద్ద కుమారుడు మూడు రోజుల కింద మరణించడంతో వారి కుటుంబాన్ని ఇన్చార్జి గజేందర్ పరామర్శించి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు గణేష్ రెడ్డి, బాబన్న, నాయకులు పోతరెడ్డి, తిరుపతి, దేవదాస్, నారాయణ కార్యకర్తలు ఉన్నారు.

### స్టూడెంట్ చాంపియన్ లకు సర్టిఫికెట్లు అందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఆగస్టు08, సూర్య మేజర్ న్యూస్**

ఆరోగ్య పాఠశాల రెండవ విడత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 18 మండలాలకు చెందిన పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై నిర్వహించిన వివిధ ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల ప్రదర్శనలు సృజనాత్మకత, అవగాహన , ఆరోగ్యంపై పెంపొందించిన చైతన్యం దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ స్టూడెంట్ చాంపియన్ లుగా ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు (సర్టిఫికేట్లు) అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఆరోగ్య సంస్కృతిని కలిగించేందుకు విద్యార్థులు మార్గదర్శకంగా మారతారని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.అన్ని మండలాల , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయకర్తలు ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసరస్వతి విద్యాపీఠం
### రాష్ట్రస్థాయి పోటిల్లో గెలుపొందిన విద్యార్థులు

**ఆదిలాబాద్, ఆగస్టు08, సూర్య మేజర్ న్యూస్**

శ్రీసరస్వతి విద్యాపీఠం తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్రస్తాయి పోటీలను భైంసా పట్టణంలో నిర్వహించిన పోటిల్లో ఆదిలాబాద్ పట్టణం లోని శ్రీసరస్వతి విద్యమందిర్ విద్యార్థులు అండర్ 11 బాడ్మింటన్ బాలికల విభాగంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో గెలుపొందరిని ప్రధానచార్యులు భావనే



సంజీవ్ తెలిపారు గెలుపొందిన విద్యార్థులు అక్షర, నవ్యశ్రీ, గీత, వైష్ణవి లను ఆచార్య బృందం అభినందించారు.

### మిగిలిన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం ఎన్నడు?

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో, మిగిలిన ఇళ్లకు లబ్ధిదారులను గుర్తించి ఇళ్లను



కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం నియోజక వర్గానికి 3500 ఇళ్లను కేటాయించగా అందులో నుండి పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారు, ఇల్లు కట్టుకోమని, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలకు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చినారు. అయితే వారి పేర్లను ఆన్లైన్ నుండి తొలగించి, ఆయా గ్రామాల్లో అర్హులైన మిగతా వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే మొదటి విడత పూర్తిగా అయినట్టు ఔతుంది అని ఆయా గ్రామాల లబ్ధిదారులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని వారి పేర్లను తొలగించి, కొత్త వారికి ఇళ్లు కేటాయించేలా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

### చికిత్స పొందుతూ ఒకరు మృతి

**వాంకిడి ఆగస్టు 8సూర్య మేజర్ న్యూస్ :** కడుపు నొప్పితో బాధపడుతున్న ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం వాంకిడి మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన చాప్లె వెంకటేష్ (30)కు గత 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈయనకు భార్య లలిత తో పాటు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు కలరు. కాగా గత రెండేళ్ల క్రితం నుంచి వెంకటేష్ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. నాటు వైద్యంతో పాటు పలు ఆస్పత్రులలో చికిత్స చేయించిన కడుపునొప్పి తగ్గలేదు. దీంతో మద్యానికి అలవాటు పడి కడుపునొప్పి వచ్చినప్పుడల్లా మద్యం తాగేవాడు. ఈ క్రమంలోనే ఈనెల 3వ తేదీన సాయంత్రం 3:30 కి మద్యం మత్తులో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నోటి నుంచి వాసన రావడంతో పురుగుల మందు తాగినట్టు గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచనలు మేరకు మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం కోలుకోవడంతో 6వ తేదీన ఇంటికి తీసుకొచ్చారు. 7వ తేదీన (గురువారం) సాయంత్రం మళ్లీ అస్వస్థతకు గురి కాగా హుటా హుటిగా ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దిక్కుతోచని స్థితిలో గురుకుల విద్యార్థులు

## -సిర్పూర్ టి గురుకులం శిథిలావస్థ

## 600 మంది విద్యార్థుల భవిష్యత్తు సస్పెన్స్‌లో!

## -అధికారుల, స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం !

## -తల్లిదండ్రుల ఆగ్రహం

**కాగజ్నగర్, ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థలో ఉండటంతో, జూలై 29న ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ సుమారు 600 మంది విద్యార్థులను హాస్టల్ నుండి ఇంటికి పంపించారు. అప్పటి నుండి ఇప్పటివరకు పది రోజులు దాటినా పాఠశాల పునఃప్రారంభం కాలేదు. డార్మెంటరీలు, మెస్ భవనాలు ఏళ్లుగా శీతల వాతావరణంలో తడిసి పాడైపోయినా, ఇప్పటి వరకు మరమ్మతులు చేయలేదు. ప్రభుత్వాలు, పాలకులు మారినా గురుకులాల పరిస్థితి మాత్రం మారలేదు. వేసవి సెలవుల్లో మరమ్మతులు చేయాల్సిన సమయంలో ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోకపోవడంతో, విద్యా సంవత్సరం మొదలై నెల 20 రోజులు కూడా కాకముందే విద్యార్థులను ఇంటికి పంపించడం తల్లిదండ్రుల్లో ఆగ్రహం రేపుతోంది. తల్లిదండ్రుల ఆరోపణల ప్రకారం మా పిల్లలు గురుకులాల్లో బాగా చదువుతారు. ఇక్కడి బోధన ప్రమాణాలు మంచి స్థాయిలో ఉంటాయి. ఇప్పుడు చదువు ఆపేసి 'మీ ఇళ్ల దగ్గర గవర్నమెంట్ స్కూల్‌కి పంపండి అని చెప్పడం సరైంది కాదు. అలా అయితే మేము గురుకులాలకు ఎందుకు పంపించాము?ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు ముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడం, మీడియాకు ఏ సమాచారం ఇవ్వకుండా విద్యార్థులను పంపేయడం కూడా అసంతృప్తి కలిగించింది. తల్లిదండ్రులు జిల్లా అధికారులను తక్షణం జోక్యం చేసుకుని మరమ్మతులు పూర్తి చేసి పాఠశాల పునఃప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా రెండు రోజుల్లో పరిష్కారం రాకపోతే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తాం అని తల్లిదండ్రులు హెచ్చరించారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఈ ఘటనను అధికారుల నిర్లక్ష్యం, పాఠశాల యాజమాన్యం వైఫల్యంగా అభివర్ణిస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని కోరుతున్నారు.

## అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న

# అటవీశాఖ ఉన్నతాధికారి

**సారంగాపూర్, ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోనే ప్రసిద్ధ ఆలయం అడెల్లి మహా పోచమ్మ అమ్మవారిని శుక్రవారం



రోజు అటవీశాఖ బాసర సర్కిల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శరవానన్ శుక్రవారం రోజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయన వెంట నిర్మల ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావు, సారంగాపూర్ మండల అటవీ ఉపక్షేత్రాధికారి నాజీర్ ఖాన్, నిర్మల్ డిఆర్ఓ సంతోష్ కుమార్, ఎఫ్ బిఓ లు సంతోష్ వెన్నెల సుజాత లు ఉన్నారు.

# 12వ తేదీన వాహనాల వేలంపాట కలదు: ఎక్సైజ్ సీఐ

**కాగజ్నగర్ ,ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లా ఎక్సైజ్ అధికారి బి.జ్యోతి కిరణ్ సమక్షంలో ఈ నెల 12వ తేదీ మంగళవారము నాడు ఉదయం 11:00 గంటలకి వివిధ కేసుల్లో అక్రమ రవాణా లో పట్టుబడిన వాహనాలకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్‌నగర్ నందు వేలం పాట కలదు. ఆసక్తిగలవారు వేలంలో పాల్గొనగలరు. మిగతా వివరాల కొరకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్ నందు సంప్రదించి, పూర్తి వివరాలు తెలుసుకుని వేలం పాట లో పాల్గొనాలని కాగజ్నగర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి.రవి కోరారు.

## నాటు సారాయి తరలిస్తున్న ఇద్దరిపై కేసు

# వాహనము స్వాదినము-ఎక్సైజ్ సీఐ రవి

**కాగజ్నగర్ టౌన్,ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని దహెగాం మండలంలోని పీకలగుండం గ్రామములో వాహనాల తనిఖీ



నిర్వహింస్తుండగ కల్వడ గ్రామానికి చెందిన అజ్మీరా రాములు, పాల్వ్య సురేష్ ఆటోలో 20 లీటర్ల నాటుసారాయి తరలిస్తు పట్టుబడగ వారిపై కేసు నమోదు చేసినట్టు కాగజ్నగర్ ఎక్సైజ్ సిఐ వి.రవి తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై పి.లోభానంద్, ఐ.సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నట్టు ఆయన తేలిపారు.

## భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ ఐఏఎస్ తో

# ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ భేటీ

**భైంసా టౌన్,ఆగస్ట్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ ఐఏఎస్ గారిని ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ గారు, అనిల్ దుగ్గే మోటివేషన్ స్పీకర్ గారితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ



సందర్భంగా ఆనందిత ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న విద్యార్థుల మోటివేషన్ తరగతులు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణలు మరియు సామాజిక సేవా కార్యక్రమాల వివరాలను సబ్ కలెక్టర్ గారికి తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో మరిన్ని కార్యక్రమాలను చేపట్టే ప్రణాళికలను వివరించారు.సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ ఐఏఎస్ ఈ కార్యక్రమాలపై సానుకూలంగా స్పందిస్తూ"విద్యా వ్యవస్థను గాడిలోకి తీసుకువచ్చి,అందరి భాగస్వామ్యంతో ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో మార్పులు తీసుకురావాలనీ,ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తేనే విద్యా నాణ్యత పెరుగుతుంది" అని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గారికి పూల మొక్క, శాలువా మరియు ఆనందిత ఫౌండేషన్ మెమెంటో అందజేసి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక మరియు స్ఫూర్తిదాయకంగా జరిగింది.ఈ కార్యక్రమం లో వాడేకర్ లక్ష్మణ్ ఆనంధిత ఫౌండేషన్ చైర్మన్ మోటివేషన్ స్పీకర్, అనిల్ దుగ్గే మోటివేషన్ స్పీకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంలో

# సాంకేతిక విప్లవానికి నాంది పలకాలి

## - జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్

**సోన్, ఆగస్టు 8 సూర్య మేజర్ న్యూస్:**

రైతులు రానున్న రోజులలో వ్యవసాయంలో నూతన సాంకేతిక విప్లవానికి నాంది పలకాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ అన్నారు. మండలంలోని జాఫ్రాపూర్ గ్రామంలో శుక్రవారం మ్యాక్స్ రైతులకు సేంద్రీయ వ్యవసాయ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సాంకేతికతతో భూసార పరీక్షలు , అగ్రి ఫ్యాబ్రిక్స్ సంస్థ ఒకే గొడుగు క్రిందకు వ్యవసాయ అవసరాలైన నాణ్యమైన విత్తనాలు



,ఎరువులు ,మందులు వ్యవసాయ యంత్రాలు , మార్కెటింగ్, సేంద్రియ వ్యవసాయ విధానంలో విలువ ఆధారిత పంటలను ఉత్పత్తి చేయడమే కాకుండా వాటిని బ్రాండ్ చేసి మార్కెట్ చేయడం , రైతులకు తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు , రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఒకే వేదికపై తీసుకొచ్చి బలోపేతం చేసే విధానంపై అవగాహన కల్పించడం జరిగింది. అగ్రి ఫాబ్రిక్స్ సంస్థ సీఈవో మెండు శ్రీనివాసులు తమ సంస్థ రైతులకు ఇచ్చు సర్వీస్ ను జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్ కు సంస్థ వెబ్ సైట్ పనిచేసే విధానాన్ని చూపిస్తూ వివరించడం జరిగింది. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలని వ్యవసాయంలో నూతన సాంకేతికతను ఇలాంటి సంస్థల ద్వారా తీసుకొని వ్యవసాయంలో సాంకేతిక విప్లవానికి నాంది పలకాలని డి ఏ ఓ సూచించారు. అలాగే రైతులు నానో యూరియా నానో డి ఎ పి ని వాడాలని , దుక్కిలో యూరియా , డి ఎ పి వేసిన రైతులు మిగతా భాగాన్ని నానో రూపంలో మాత్రమే పిచికారీ చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా సంస్థ అందిస్తున్న సేవలకు అగ్రి ఫాబ్రిక్స్ సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వినోద్ కుమార్ , ఏ ఈ ఓ అశోక్ కుమార్, సంస్థ ప్రతినిది సాహిత్య, మ్యాక్స్ అధ్యక్షులు సాయిరెడ్డి , సభ్యులు పాల్గొన్నారు.

## గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో

# ఆరోగ్య రక్షాబంధన్ కార్యక్రమం

**భైంసా టౌన్,ఆగస్ట్ 08,సూర్య మేజర్ న్యూస్**




భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ముందస్తు రాఖీ పండగను పురస్కరించుకొని "ఆరోగ్య రక్షాబంధన్"కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముప్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ "ఆరోగ్య రక్షాబంధన్"గా కుటుంబ సమేతంగా పండగను జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధి ఉప్పురాజు,కళాశాల అధ్యాపకులు సంతోష్,హారిత, శ్రీదేవి,విద్యార్థులు ఉన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోండి

## - ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్

**లక్షెట్టిపేట, ఆగష్టు 08, సూర్య మేజర్ న్యూస్ :**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ సూచించారు. మండలంలోని ఊత్కూర్ ,ఇటిక్యాల గ్రామాలలో శుక్రవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



మంచిర్యాల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ఈ వైద్య శిభిరం లో 60 మందికి ఎక్స్ రే మరియు తెమడ పరీక్షల నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి సిబ్బందితో కలిపి 102 వాహనాల్లో పంపించామన్నారు. మరో 50 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అంజేయడం జరిగిందన్నారు. అనంతరం టిబి వ్యాధి గురించి ఎవరు భయపడొద్దని ఉదహరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్, ఆర్ బీఎస్ కే వైద్యులు డాక్టర్ శరత్ బాబు, డాక్టర్ శోభ , టీబీ జిల్లా కో ఆర్డినేటర్ సురేందర్, జిల్లా ఎన్ సీడి డిపీసి లక్ష్మణ స్వామి ,సూపర్ వైజర్లు సురేష్, శోభ ,మార్త , ఎంఎల్ హెచ్ పి మౌనిక ,హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎం విజయదర్షిని, చిలకమ్మ మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 08, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణపూర్ పట్టణంలో గల గణేష్ నగర్ జిటి హాస్టల్ ముందు వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తులు ఎంత వైభవంగా



నిర్వహించారు, అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గూడుపు గురుమూర్తి మాట్లాడుతూ..శ్రావణమాసం సందర్భంగా గురువారం రోజున మహా హోమం కార్యక్రమం చేపట్టడం జరిగిందని శ్రావణ శుక్రవారం ఉదయం మహిళలచే కుంకుమ పూజలు, మధ్యాహ్నం 12 :19 నిమిషాలకు ఉత్తరాషాడ నక్షత్రయుక్త తులా లగ్న యందు శ్రీ శ్రీ పోలేరమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరపడం జరిగిందని. రామకృష్ణాపూర్ పట్టణంలో రేలి కుల సంఘం బాంధవుల కుటుంబాల ఆరాధ్య దైవమైన శ్రీ పోలేరమ్మను ప్రతి సంవత్సరం ఈ గుడి యొక్క ప్రాంగణంలో జాతర నిర్వహించుకుంటామని కానీ శాశ్వత విగ్రహం లేక పోవడంతో ఆ తల్లి దయవల్ల ఈ సంవత్సరం శాశ్వత విగ్రహ ప్రతిష్టను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు అదేవిధంగా ఆదివారం రోజున శ్రీ పోలేరమ్మ బోనాల జాతర నిర్వహించుకోవడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బంగారు ప్రసాద్, రమేష్, లక్ష్మణ్, నరసింహులు, అప్పారావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 11న జిల్లాకు షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు రాక-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్నగర్, ఆగస్టు 8, 2025:**

ఈ నెల 11వ తేదీన కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు షెడ్యూల్డ్ కులముల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ రానున్నారని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్. సి. బస్తీని సందర్శించి, షెడ్యూల్డ్ కులాల ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## తహశీల్దార్ జ్యోతి మృతి రెవెన్యూ శాఖకు తీరని లోటు -మంచిర్యాల ఆర్.డి.ఓ. గూడూరు శ్రీనివాస రావు

**మంచిర్యాల టౌన్, ఆగష్టు 8, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండల తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ గత మంగళవారం రాత్రి అకాల మరణం చెందిన కుమారి జ్యోతి మరణం రెవెన్యూ శాఖకు తీరనిలోటని మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మంచిర్యాలలోని ట్రెసా భవనంలో ట్రెసా ఆధ్వర్యంలో ఆమె సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్.డి.ఓ. మాట్లాడుతూ రెవెన్యూ



ఉద్యోగులకు ఈ మధ్యన చాలా ఒత్తిడి ఉందని, పనిచేసేటప్పుడు ఒత్తిడికి గురి కావద్దని అన్నారు.ఈ సందర్భంగా పలువురు తహశీల్దార్లు,రెవెన్యూ ఉద్యోగులు,ట్రెసా నాయకులు మాట్లాడుతూ తహశీల్దార్ జ్యోతి ఒక ధైర్యవంతురాలు అయిన రెవెన్యూ అధికారి అని కొనియాడారు. అందరితో కలుపుగోలుగా ఉండే మనిషి అన్నారు.అలాంటి వ్యక్తి కూడా ఒత్తిడికి గురి కావడం,దానివల్ల ఆమె ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు.ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే క్రమంలో ఒత్తిడికి గురవడం కూడా ఆమె మరణానికి ఒక కారణమని పలువురు అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులు ఆమెతో పనిచేసిన కాలాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురి అయ్యారు.అంతకు ముందు ఉద్యోగులందరు ఆమె మృతికి సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.ఈ సంస్మరణ సభలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఇత్యాల కిషన్,కార్యదర్శి ఎల్.కృష్ణ,ట్రెసా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. మధుసూదన్,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు దేశ్ పాండే,టి.జి.ఓ.అధ్యక్షురాలు వనజ రెడ్డి, టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు గడియారం శ్రీహరి, టి.జి.ఆర్.ఎస్.ఏ.అధ్యక్షులు పోచయ్య, జిల్లాలోని తహశీల్దార్లు,నాయబ్ తహశీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేసేవారిపై కఠిన చర్యలు -జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నిన్న ఒక ప్రకటన ద్వారా తెలిపిన వివరాలు... రాబోయే గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్, ట్వీటర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన,



వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కావున ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. లేని వార్తలను ఉన్నట్లు సృష్టించి, ఇతర పత్రికల పేర్లను వాడుతూ సోషల్ మీడియాలో షేర్ చేసిన, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా మార్ఫింగ్ చేసిన ఫోటోలు వీడియోలు క్రియేట్ షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ గారు సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670551 కి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**

**మంచిర్యాల టౌన్, ఆగష్టు 8,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ని విజయవంతం చేయాలి అని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన సదస్సు లో వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి జాతీయ నాయకుని విగ్రహాన్ని శుభ్రం చేయాలని బీజేపీ కార్యకర్తలు కు తెలిపారు.14 వ తేదీ సాయంత్రం ప్రతి మండల కేంద్రంలో స్మృతి దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా విభజన సందర్భంగా జరిగిన విద్రోహాన్ని ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మండల కేంద్రంలో ఉన్న స్వాతంత్ర సమరయోధులను సత్కరించి వారి ఆశీర్వాదం పొందాలని సూచించారు. ప్రతి ఇంటికి జెండా అందించే సమయంలో ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారతదేశ ప్రదర్శించిన వీరత్వాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలనితెలిపారు. ప్రతి మండల కేంద్రంలో స్థిరంగా బైక్ నిర్వహించాలని అన్నారు. మొత్తంగా జాతీయ భావాన్ని ప్రతి వ్యక్తిలో నింపే విధంగా కార్యకర్తలు కృషి చేయాల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, పుల్లం తిరుపతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం మాజీ, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**

**నిర్మల్ ఆగష్టు 8, సూర్య మేజర్ న్యూస్**



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 11 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుండి 18 వ తేదీ వరకు నులిపురుగుల నిర్మూలన కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు మొదలుకొని, ప్రభుత్వ పాఠశాలను కళాశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 1,91,998 మందికి ఈ మాత్రలను అందించబోతున్న అంటూ తెలిపారు. ఏదైనా కారణాల వల్ల 11వ తేదీన ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ అప్ డే సందర్భంగా మాత్రలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి నైయానా రెడ్డి, వైద్యశాఖ అధికారులు సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ ఆకారంలో కూర్చుని వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

**భైంసా రూరల్,ఆగష్ట్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రాఖీ ఆకారంలో కూర్చొని పండగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ రాఖీ పండగా అన్న చెల్లెలి ఆత్మీయతకు ప్రతీక అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉన్నారు.



## శ్రీ నాగభూషణ విద్యాలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

**ముధోల్ ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్**

బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు అమ్మవారి విగ్రహాలను అపురూపకంగా అలంకరించి ప్రత్యేకంగా పూజలు చేశారు. పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్చారణాల మధ్య వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జారికొటే బాబురావు పాల్గొని పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. వరలక్ష్మి వ్రతం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కోరిన వరాలు నెరవేరాలని వరలక్ష్మిదేవి రూపంలో ఉన్న అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం విద్యార్థులకు వరలక్ష్మి వ్రత విశిష్టత తెలియజేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

**కాగజ్నగర్, ఆగస్టు 8, సూర్య మేజర్ న్యూస్:**

కార్తిక అక్షరాస్యత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోసిని, చింతగూడ, కాగజ్ నగర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్లు సుమిద్ నిమ్సత్కర్, అన్నారు. శుక్రవారం కాగజ్నగర్ మండలంలోని కోసిని, ఊట్పల్లి గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఆర్థిక అక్షరాస్యత, భీమా పథకాలపై అవగాహన కల్పించారు. నగదు రహిత లావాదేవీలు చేసే సమయంలో సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని




వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, భీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు పిఎం జీవన్ జ్యోతి పథకం కింద 18 నుండి 50 సంవత్సరాల వయసు కలిగిన వారు సంవత్సరానికి 436 రూపాయలను చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ఇన్సురెన్స్ వస్తుందని తెలిపారు. అదే విధంగా పీఎం సురక్షా భీమా కింద 18 నుండి 70 సంవత్సరాల వయసు వారు సంవత్సరానికి 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద భీమా కింద 2 లక్షల వరకు చెల్లిస్తారని, ప్రమాదం లో అంగవైకల్యం కలిగిన వారికి కూడా వర్తిస్తుందని తెలి పారు. ఈ రెండు పథకాలు ఖాతాదారులకు ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. వీటితో పాటు అటల్ పెన్షన్ యోజన పథకాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో చిట్టి రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సూరజ్, కొమురం భీం ఆసిఫాబాద్ సి ఎల్ ఎఫ్ కౌన్సిలర్ లు సంజీవ్, ప్రశాంత్, బ్యాంకు మిత్రలు రామానుజం, రవి ప్రసాద్, జగ్గారావు, శ్యాంసుందర్, రాజు, ఉప సర్పంచ్లు నగునూరి శ్రీనివాస్ గౌడ్, రామ్ షా, తదితరులు పాల్గొన్నారు.